www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 09 | జూన్ | 2026 | పేజీలు: 08

ధాన్యం కొనుగోళ్లలో
వేగం పెంచాలి

ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉంటే రైస్ మిల్లులకు తరలించాలి

అపరెల్ పార్క్, గోదాముల్లో అన్ లోడింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో : జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ..మిగతా 2లో

ఆహార నాణ్యత, తాగునీటి సౌకర్యాలపై
ప్రత్యేక దృష్టి

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

పాఠశాలలు, వసతి గృహాల పునఃప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

విద్యార్థులకు సురక్షిత, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి

ములుగు, అక్షిత న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ..మిగతా 2లో

ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు
గడువు పొడిగింపు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అక్షిత బ్యూరో, అదిలాబాద్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా జిల్లాలో ఎంపిక చేసిన 74 పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించ నున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి (2026-27) గాను ఎంపిక చేసిన 74 పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో నియమించేందుకు ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం ..మిగతా 2లో

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను
ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రయోజనాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచారం నిర్వహించాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా బలమైన సంకల్పంతో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చేపట్టిన రథయాత్ర ..మిగతా 2లో

నిర్దేశిత గడువులోగా ఇందిరమ్మ
ఇండ్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో: వాసలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదనే వివరాలను సంబంధిత అధికారులను ..మిగతా 2లో

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి...

మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాములకు ధాన్యం తరలించేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని, కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయిన కేంద్రాల నుంచి హమాలీలను అన్ లోడింగ్ కు వినియోగించాలని సూచించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వర్షంతో జిల్లాలో ఎక్కడైనా ధాన్యం తడిసి ఉంటే వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

జరిగిందని, దరఖాస్తుల స్వీకరణ గడువు సోమవారంతో ముగియనుండగా, మరో రెండు రోజులు (జూన్ 10, 2026) వరకు పొడిగించడం జరిగిందని, ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 12 న ఇంటర్వ్యూల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అర్హులైన మహిళా అభ్యర్థులు ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2), ఆయా పోస్టుకు ఏడవ తరగతి పాసై ఉండాలని, తమ దరఖాస్తులో పూర్తి వివరాలు నింపి ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను జతచేసి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి తేదీ:10-06-2026 సాయంత్రం 4:00 గంటలలోపు అందజేయాలన్నారు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 5 సంవత్సరాలు, ఎక్స్-సర్వీస్ పర్సన్స్‌కు 3 సంవత్సరాలు, దివ్యాంగ మహిళలకు 10 సంవత్సరాల వయోసడలింపు ఉంటుందన్నారు. ఎంపిక ప్రక్రియ స్థానికత, మెరిట్ ఆధారంగా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్దేశిత గడువులోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ప్రతి ఇల్లు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో నేరుగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.అలాగే గ్రామంలో ఇంకా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన కుటుంబాలు ఎన్ని ఉన్నాయో, వారిలో ఎల్-2 కేటగిరీలో ఎంత మంది ఉన్నారో, అర్హులైన వారు ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపించామన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆహార నాణ్యత, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి...

వసతి గృహాల పునఃప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు సురక్షిత, పరిశుభ్రమైన వాతావరణం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ., ఎం. సంపత్ రావుతో కలిసి పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాలు, వసతి గృహాల పునఃప్రారంభంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి టెలిఫోన్ ద్వారా మంత్రి సీతక్క సమావేశంలో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విద్యార్థుల భద్రత, పరిశుభ్రతపై రాజీ ఉండకూడదు: మంత్రి సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల, వసతి గృహంలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి, సంప్రదాయాలు,

మంచి అలవాట్లపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. "నమస్కారం -- మన సంస్కారం" భావనను విద్యార్థుల్లో పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. శ్రమదానం, విజ్ఞాన విహారయాత్రలు నిర్వహిస్తూ జిల్లాలోని ప్రముఖ పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. ఆదివాసీ, గిరిజన విద్యార్థుల భాష, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. బియ్యం, కూరగాయలు, గుడ్లు, ఇతర సరుకుల నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. వంటశాలల్లో పరిశుభ్రత పాటిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు.

అన్ని వసతులతో పాఠశాలలను సిద్ధం చేయాలి: కలెక్టర్ హేమంత్ సహదేవరావు

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రతి పాఠశాల, వసతి గృహాన్ని అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పునఃప్రారంభానికి అన్ని విద్యాసంస్థలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ఆర్ఓ ప్లాంట్ల పనితీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సరఫరా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని చెప్పారు. వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పాఠశాలల్లో వైద్య శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల వంటి సీజనల్ వ్యాధుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పరిసరాల్లో పొదలు, చెత్త, మురుగు నిల్వలు తొలగించాలని, మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. బాలికల వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేక భద్రతా, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు, వైరింగ్‌ను తనిఖీ చేసి లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా భవనాల భద్రతను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డీఆర్ఓ రవికుమార్, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటి పేజీ తరువాయి...

సోమవారం వనపర్తి జిల్లాలోకి జిల్లాలోకి ప్రవేశించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి పెబ్బేరు పట్టణంలో బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు బస్సులో ప్రయాణం చేస్తూ పెబ్బేరు పట్టణంలోని వీధుల గుండా పర్యటించారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి ఎంతగానో తోడుపాటునందిస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అండగా నిలబడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు చైర్మన్లుగా నియమించడం, పాటు పాఠశాలల్లో విద్యార్థులకు వంట ఏజెన్సీలుగా మహిళలే ఉండటం, స్కూల్ విద్యార్థులకు మహిళలే స్కూల్ డ్రెస్లను కుట్టించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడం, మహిళా భాగస్వామ్యంతో సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు, మహిళలకు డీజిల్ బంకుల ఏర్పాట్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు రైతు ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్, అన్నదాతలకు రాయితీపై వ్యవసాయ ఉపకరణానికి సంబంధించిన అన్ని పనుముట్ల పంపిణీ, తమ సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత సన్న బియ్యం, విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, ఫిష్ ప్రాసెసింగ్ సెంటర్ లు, పెబ్బేరులో 30 పడకల ఆసుపత్రి, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీలలో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం లాంటి అనేక పథకాలను చేపట్టి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చేపట్టిన రథయాత్ర కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలలో ముగించుకుని వనపర్తికి రావడం ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బోయల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, గోపాల్పేట మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్యశీల రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష ఆదరణ

42 మంది సమస్యలపై స్పందించిన కవ్వంపల్లి

మానకొండూర్ అక్షిత న్యూస్: హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం వే2న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా ఆలకించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది ఫోన్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు.

ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శ్రద్ధగా విని, వాటిపై సమగ్రంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, కొన్ని సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రజలు వెల్లడించిన అత్యవసర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత మండల స్థాయి అధికారులకు కూడా సమాచారం అందించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గానికి పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ , బెజ్జంకి మండలానికి 100 కోట్లతో వ్యవసాయ కళాశాల, మానకొండూర్ లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయని చెప్పారు. ప్రధాన సమస్యగా మారిన గుండ్లపల్లి-కొత్తూర్ రోడ్ పనులు వేగవంతం, నిధుల మంజూరు విషయం ముఖ్యమంత్రి దృష్టికి ఇదివరకే తీసుకువచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల కోసం అన్ని గ్రామాల నుంచి డిమాండ్ పెరిగిందని ఆయన వివరించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొందరు వ్యక్తులు వాటికి ఆటంకాలు సృష్టిస్తుండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిని నిలిచిన వే2న్యూస్ యాజమాన్యాన్ని డాక్టర్ కవ్వంపల్లి

గ్రామ సమస్యల పరిష్కారానికి అందరు కృషి చేయాలి

గ్రామ సర్పంచు నుకం మస్తాన్

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: ప్రజా పాలనలో భాగంగా లింగాల మండల పరిధిలోని దత్తారం గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు . ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచు నుకం మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో ఏ ఈ ఓ షైనీ మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షం అధికంగా కురువకపోవచ్చు అని అందుకుగాను జొన్న సజ్జ చేసారా తదితర ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీ కింద లింగాల వ్యవసాయ కార్యాలయంలో జిలుగు విత్తనాలు ఒక బస్తా 2450 రూపాయలకు లభిస్తుందని తెలిపారు. 45 రోజుల్లో పూర్త వచ్చిన వెంటనే మొత్తము దున్నుకోవాలని సూచించారు. తర్వాత పంటలు వేసుకుంటే చాలా లాభాదాయకంగా వస్తాయని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని. గుర్తింపు కార్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో నీటిలో బ్యాక్టీరియా ఉంటుంది . నీటిని వేడి చేసుకోవాలని అట్టి నీటిని తాగాలని సూచించారు. ఇంటిదగ్గర సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని. గ్రామంలో లీకేజీలు ఎక్కడైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంకు శుభ్రపరచాలని వాటి ద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని. మనం ఇళ్లల్లో వాడే నా పికల్స్ సపరేట్గా వేయాలని. ప్రతిరోజు మన ఇంటి దగ్గరికి మన పరిసరాలలో చెత్త సేకరణ చేసేందుకు ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. బయట ఎక్కడ కూడా వెయ్యరాదని . పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి మాట్లాడుతూ 2002, 2025లో ఓటర్ నమోదు ప్రక్రియ ఈనెల 25 నుండి జూలై 25 వరకు ప్రతి ఇంటికి బిఎల్వోలు ఓటర్ నమోదు గురించి వస్తున్నారని వారందరికీ సహకరించి ఓటర్ నమోదు ఫామ్ నింపి ఇవ్వాలని సూచించారు. విద్యుత్ ఏయి అప్పలనాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామంలో ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ స్తంభాలు తాకరాదని. మీటర్లు లేకుండా కొండ్లు వేయరాదని. విద్యుత్తు లైన్ల కింద ఎవరు కూడా ఉండరాదని. గ్రామంలో ట్రాన్స్ఫారంలు దగ్గర ఆన్ ఆఫ్ స్విచ్లు ఎవరు పడితే వాళ్ళు వెళ్లరాదని . విద్యుత్ అధికారులకు చెప్తే తప్ప స్వంత నిర్ణయాలు తీసుకోరాదని తెలిపారు. ప్రత్యేకంగా 9800 డిడి కట్టుకుంటే ఒక కిలోమీటర్ దూరం వరకు పోల్స్ వైర్ ఇవ్వడం జరుగుతుందని. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ: అంగన్వాడి సెంటర్లో ప్రతినెల బరువు ఎత్తులను తీయడం జరుగుతుందని . మూడు సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతంతో పాటు గుడ్లు ఇవ్వడం జరుగుతుందని. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రం కు పంపించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లో ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని . ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు పిసి మాల్యా నాయక్ కనకయ్య మాట్లాడుతూ సైబర్ క్రైమ్ వల్ల నష్టపోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని. గ్రామంలో మైనర్ బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత నేరమని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రగ్స్. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని యువతకు సూచించారు. తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచు నుకం మస్తాన్, ఉప సర్పంచ్ వెంకటయ్య.మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. విద్యుత్ ఏయి అప్పలనాయుడు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. సిడిపిఓ దమయంతి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పంచాయతీ కార్యదర్శి వినోద్, అంగన్వాడి కార్యకర్తలు కలమ్మ. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. టెక్నికల్ ఈసీ శ్రీనివాసులు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు . తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

టీడీపీ నేతల డిమాండ్

నారాయణ పేట,అక్షిత ప్రతినిధి: నల్గొండ జిల్లా హైదరాబాద్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పెట్రోలు పోసి నిప్పుపెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణ పేట తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన అనంతరం రెండు రూపాయల కిలో బియ్యం, కూడు-గూడు-గుడ్డ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన పాలన అందించారని గుర్తు చేశారు.

ఎన్టీఆర్ ఏ ఒక్క ప్రాంతానికి చెందిన నాయకుడు కాదని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన మహానుభావుడని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం, నిప్పుపెట్టడం అత్యంత బాధాకరమైన మరియు ఖండించదగిన చర్య అని పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఈ ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించి, ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్,దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షుడు లింగారెడ్డి, లింగారెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

దేవరకద్ర అక్షిత ప్రతినిధి: చిన్న చింత కుంట మండలం ఫర్దిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి కావాలి నరేష్ మరియు కుమ్మరి ఆంజనేయులు, పూజారి మల్లేష్, కావాలి నరేందర్, కావాలి శ్రీశైలం, కుర్వ పెద్ద అంజి, మంగలి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నుండి మంగలి కరుణాకర్, మరికల్ మల్లప్ప, మంగలి రఘు, మంగలి జగదీష్, కుమ్మరి నరేష్, కావాలి నడిపి కుర్మప్ప, చాకలి నరేష్, మంగలి రాజు, ప్యాట గోవర్ధన్ తదితరులు పెద్ద ఎత్తున నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.

జోరుగా బడిబాట

అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంగా పోస్టర్లు

ప్రచారం కోసం వాట్సాప్, ఏఐ వాడుతున్న టీచర్లు

15 నుంచి ప్రారంభం కానున్న బడులు

వలిగొండ/ అక్షిత న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాకుండా, ఈ ఏడాది విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జోరుగా సాగుతున్నది. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 15వ తేదీన పాఠశాలలు రీఓపెన్ కానున్న నేపథ్యంలో.. బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చించేందుకు వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో సోమవారం రోజున బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఉపాధ్యాయులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికీ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలో పది శాతం విద్యార్థుల నమోదు పెంచాలని విద్యాశాఖ యోచిస్తున్నది. ఈ బడిబాట కార్యక్రమంలో సర్పంచ్ వేముల అనూష, ఉప సర్పంచ్ దేవేందర్ కార్యదర్శి జోగు సైదులు,వార్డు మెంబర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

డిజిటల్ వేదికలపై టీచర్ల మోటివేషన్

సాంకేతికతను వాడుకుంటూ ఉపాధ్యా యులు సరికొత్త పంథాలో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి.. వాటి ద్వారా విద్యార్థులు, తల్లి దండ్రులను మోటివేట్ చేస్తు న్నారు. ఆడియోలు, వీడియోలు, బడిబాట కరపత్రాలను గ్రూపుల్లో షేర్ చేస్తూ ప్రభుత్వ పాఠశాల ల్లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఇందుకోసం ఏఐ ని కూడా విని యోగిస్తున్నారు.

ఈ ఏడాది నుంచే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగ దానికి ఈ ఏడాది మరో సరికొత్త ఆకర్షణ తోడైంది. విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ విద్యా సంవత్సరం నుండి కొత్తగా బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయాన్నే వేడివేడి రుచి కరమైన అల్పాహారం కూడా లభించనుండటంతో దూరం నుండి స్కూళ్లకు వచ్చే విద్యార్థులకు ఆకలి బాదలు తగ్గనున్నాయి. ఈ వినూత్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల నిరంతర కృషితో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు రికార్డు స్థాయిలో నమోదవుతా యని విద్యాశాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 15న విద్యార్థులకు స్వాగతం పలి కేందుకు పాఠశాలలు సిద్ధమవుతున్నాయి.

పోస్టర్లు, హోర్డింగులతో వినూత్న ప్రచారం

గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రభుత్వ స్కూళ్ల ప్రత్యేకతలను వివరిస్తూ టీచర్లు పెద్ద ఎత్తున పోస్టర్లు, హోర్డింగులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూళ్లలో అందుబాటులో ఉన్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, డిజిటల్ క్లాసులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి అంశాలను వివరిస్తూ తల్లిదండ్రులలో అవ గాహన కల్పిస్తున్నారు. బడి మానేసిన పిల్లలు, అంగన్వాడీ పిల్లలను గుర్తించి వారిని బడిబాట పట్టించేలా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఆర్డీవో సుమ

పర్వతగిరి అక్షిత ప్రతినిధి: పర్వతగిరి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ చీదురు శంకర్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ సోమవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) శ్రీమతి సుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుమ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి ఇంటి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీకి అందించాలని, గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధనాన్ని పొదుపుగా వినియోగించాలని తెలిపారు. ఎంపీడీఓ మాలోతు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవడంతో పాటు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఫార్మ్ పాండ్స్ నిర్మించుకోవాలని కోరారు. తహసీల్దార్ వెంకటస్వామి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎంఈఓ భిక్షపతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. వ్యవసాయ అధికారి ప్రశాంత్ వర్షాకాలంలో సాగు చేయాల్సిన పంటలపై రైతులకు సూచనలు అందించడంతో పాటు వరి కోతల అనంతరం పొలాల్లో అవశేషాలకు నిప్పు పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషు, పంచాయతీ కార్యదర్శి రఘు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సీసీలు, సీఏలు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే పల్లె ప్రగతి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

గ్రామ సర్పంచ్ వేముల అనూష

వలిగొండ/అక్షిత న్యూస్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష ఆధ్వర్యంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇళ్లల్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల నివారణ, సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కిరణ్, కార్యదర్శి జోగు సైదులు, వెటర్నరీ డాక్టర్ ఉష,ఏఈఓ క్రాంతి, జిపిఓ అనిత, ఎం ఎల్ హెచ్ పి బాలజ్యోతి, ఏఎన్ఎం స్వరూప గ్రామ ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్ వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్ లు,పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ హేమంత్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ములుగు, అక్షిత న్యూస్: ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను త్రైమాసికంగా తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాం సీల్స్‌ను పరిశీలించిన కలెక్టర్, గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిరంతరం ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటల పాటు పకడ్బందీ భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి అందరు కృషి చేయాలి

గ్రామ సర్పంచు జంగిటి మంజుల సుభాష్ రెడ్డి

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: ప్రజా పాలనలో భాగంగా లింగాల మండల పరిధిలోని సాయిన్ పేట గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు . ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచు జంగిటి మంజుల సుభాష్ రెడ్డి

అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సభలో ఏ ఈ ఓ షైనీ మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షం అధికంగా కురువకపోవచ్చు అని అందుకుగాను జొన్న సజ్జ చేసారా తదితర ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీ కింద లింగాల వ్యవసాయ కార్యాలయంలో జిలుగు విత్తనాలు ఒక బస్తా 2450 రూపాయలకు లభిస్తుందని తెలిపారు.45 రోజుల్లో పూర్త వచ్చిన వెంటనే మొత్తము దున్నుకోవాలని సూచించారు. తర్వాత పంటలు వేసుకుంటే చాలా లాభాదాయకంగా వస్తాయని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని. గుర్తింపు కార్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో నీటిలో బ్యాక్టీరియా ఉంటుంది . నీటిని వేడి చేసుకోవాలని అట్టి నీటిని తాగాలని సూచించారు. ఇంటిదగ్గర సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని. గ్రామంలో లీకేజీలు ఎక్కడైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంకు శుభ్రపరచాలని వాటి ద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు.

ఉప సర్పంచ్ శారద.మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. విద్యుత్ ఏయి అప్పలనాయుడు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. సిడిపిఓ దమయంతి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పంచాయతీ కార్యదర్శి వినోద్, అంగన్వాడి కార్యకర్తలు కలమ్మ. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. టెక్నికల్ ఈసీ శ్రీనివాసులు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు . తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై ఎంపీ రఘునందన్ రావు ఫైర్

సంగారెడ్డిలో మీడియా సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యలు

సంగారెడ్డి అక్షిత బ్యూరో: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పలువురు నేతల వ్యాఖ్యలపై స్పందిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. కేవలం వార్తల్లో నిలవాలనే ఉద్దేశంతోనే కల్వకుంట్ల కవిత ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. కవిత ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తాము గౌరవప్రదంగానే స్పందిస్తామని, అయితే వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. జహీరాబాద్ ఎంపీ ఎవరో కూడా తెలియకుండా మాట్లాడడం విచారకరమని, తాను మెదక్ ఎంపీ అని స్పష్టం చేశారు. బుల్లెట్ ట్రైన్ అంశంపై తాను ఎప్పుడూ వ్యాఖ్యానించలేదని తెలిపారు. సింగూర్ జలాల అంశంపై మాట్లాడుతున్న కవిత కుటుంబం అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఆ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. జగ్గారెడ్డి, రఘునందన్, దామోదర్ రాజనర్సింహలపై అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. తెల్లాపూర్‌ను తెలంగాణపురంగా మారుస్తామని గతంలో హామీ ఇచ్చారని, అయితే పదేళ్ల పాలనలో ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. జహీరాబాద్, మెదక్ ఎంపీల గురించి కూడా స్పష్టమైన అవగాహన లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వ్యక్తిగత కుటుంబ వ్యవహారాల్లో తనను లాగడం తగదని, అలాంటి రాజకీయాలను తాను చేయనని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్ల రూపాయలతో ప్రత్యేక బస్సు కొనుగోలు చేసినప్పటికీ మెదక్ జిల్లాలో ప్రజల మధ్య తిరగలేదని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ నిర్వహణకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. తాము ఎవరితోనూ రాజీ పడకుండా రాజకీయాలు చేస్తున్నామని, లాలూచీ రాజకీయాలు చేసే కుటుంబం తమది కాదని వ్యాఖ్యానించారు. దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు, రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దె భవనంలో కొనసాగడం, సింగూర్ జలాల శుద్ధి వంటి సమస్యలను గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. కేవలం కుటుంబ వారసత్వం కారణంగా పదవులు పొందారని విమర్శిస్తూ, తాను ఎప్పుడూ ములాఖాత్ రాజకీయాలు చేయలేదన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం సంగతి పక్కన పెడితే, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసి ఎన్ని స్థానాలు గెలుస్తారో చెప్పాలని సవాల్ విసిరారు. ఇకపై జిల్లాకు వచ్చి తన పేరును ప్రస్తావిస్తూ విమర్శలు చేస్తే జూబ్లీహిల్స్‌లోని వారి నివాసం ఎదుటే మీడియా సమావేశం నిర్వహించి సమాధానం ఇస్తానని హెచ్చరించారు. మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదని ఎవరైనా చెబితే, అందుకు ప్రధాన కారణం కేసీఆర్ పాలనేనని అన్నారు. అధికారాన్ని ప్రజల అభివృద్ధికి కాకుండా కుటుంబ ఆస్తుల పెంపుదలకు వినియోగించుకున్నారని ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ అంశానికి తనకు ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వం సంబంధిత పత్రాలు అందిస్తే పార్లమెంట్‌లో ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలను పట్టించుకోని వారు ఇప్పుడు ఉచిత విద్య, వైద్యం పేరుతో కొత్త రాజకీయాలు చేయడం ప్రజలను మోసం చేయడమేనని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దు

అదనపు కలెక్టర్ భాస్కరరావు

వలిగొండ/అక్షిత న్యూస్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 72 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 48, మున్సిపాలిటీ 7, సర్వే ల్యాండ్ 3, గ్రామీణ అభివృద్ధి 3, పిడి హౌసింగ్ 3, సంక్షేమ శాఖ 2, వ్యవసాయ, ఇరిగేషన్, ఉపాధి కల్పన, విద్య, బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , ఆర్డీవో శేఖర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకోవాలి

అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి

రాయపర్తి అక్షిత ప్రతినిధి: మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరుకాగా, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కూచన ప్రకాశ్ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు కీలకమని, వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తహసిల్దార్ శ్రీనివాస్ జనాభా లెక్కలు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఎంపీడీఓ కూచన ప్రకాశ్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టరుకు అందించాలని, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను పాటించి కొత్తూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, స్వచ్ఛత కోసం పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిప్ప శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అస్మా, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

గ్రామ సర్పంచు అతినారపు శివకుమార్

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: 99 రోజుల ప్రణాళికలో భాగంగా లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు . ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచు అతినారపు శివకుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సభలో ఏ ఈ ఓ సైనీ మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షం అధికంగా కురువకపోవచ్చు అని అందుకుగాను జొన్న సజ్జ చేసారా తదితర ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీ కింద లింగాల వ్యవసాయ కార్యాలయంలో జిలుగు విత్తనాలు ఒక బస్తా 2450 రూపాయలకు లభిస్తుందని తెలిపారు.45 రోజుల్లో పూర్త వచ్చిన వెంటనే మొత్తము దున్నుకోవాలని సూచించారు. తర్వాత పంటలు వేసుకుంటే చాలా లాభాదాయకంగా వస్తాయని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని. గుర్తింపు కార్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో నీటిలో బ్యాక్టీరియా ఉంటుంది . నీటిని వేడి చేసుకోవాలని అట్టి నీటిని తాగాలని సూచించారు. ఇంటిదగ్గర సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని. గ్రామంలో లీకేజీలు ఎక్కడైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంకు శుభ్రపరచాలని వాటి ద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని. మనం ఇళ్లల్లో వాడే నా పికల్స్ సపరేట్గా వేయాలని. ప్రతిరోజు మన ఇంటి దగ్గరికి మన పరిసరాలలో చెత్త సేకరణ చేసేందుకు ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. బయట ఎక్కడ కూడా వెయ్యరాదని . పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి మాట్లాడుతూ 2002, 2025లో ఓటర్ నమోదు ప్రక్రియ ఈనెల 25 నుండి జూలై 25 వరకు ప్రతి ఇంటికి బిఎల్వోలు ఓటర్ నమోదు గురించి వస్తున్నారని వారందరికీ సహకరించి ఓటర్ నమోదు ఫామ్ నింపి ఇవ్వాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రగ్స్. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని యువతకు సూచించారు. తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచు అతినారపు శివకుమార్. ఉప సర్పంచ్ గుద్దటి కృష్ణయ్య. మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. విద్యుత్ ఏయి అప్పలనాయుడు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. సిడిపిఓ దమయంతి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పంచాయతీ కార్యదర్శి రమేష్ కుమార్, జిపిఓ జంగయ్య. అంగన్వాడి కార్యకర్తలు పుష్పలత. డీలర్ ఎగ్ బాల్ , చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. టెక్నికల్ ఈసీ శ్రీనివాసులు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు . తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా దురిశెట్టి రమేష్ ఎన్నిక

రాయపర్తి అక్షిత ప్రతినిది: ఉపసర్పంచుల ఫోరం రాయపర్తి మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా దూరిశెట్టి రమేశ్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా చిర్ర నాగరాజు, చిప్ప శ్రీనివాస్, కుంభం లలిత, లేతాకుల రత్నాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మునావత్ శంకర్ నాయక్, సహాయ కార్యదర్శులుగా భూక్యా లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, నవీన్ నాయక్ ఎన్నికయ్యారు. అధికార ప్రతినిధిగా మచ్చ రమేశ్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా సభ్యులు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు, ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని వారు నిర్ణయించారు.

భూములు కబ్జా చేసిన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

భూ కబ్జా ఘటనపై కలెక్టర్‌కు సీపీఎం జిల్లా నాయకుల పిర్యాదు

సంగారెడ్డి అక్షిత బ్యూరో: వట్ పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామ పరిధిలో అధికారం అండతో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన అనిల్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ వట్ పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామ పరిధిలో సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో కొరివి కుంట భూముల కబ్జా పై సమగ్ర విచారణ చేయాలని, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాశీడ్ చేశారు. కొందరు నాయకులు కొరివి కుంటతో పాటు చుట్టూ వందల ఎకరాలు భూ కబ్జాకు పాల్పడుతున్న అధికారులు చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. ప్రభుత్వ భూమి ఇరిగేషన్ భూములలో పెద్ద పెద్ద రాళ్లు వేసి, కరెంట్ స్తంబాలు వేసి కబ్జా చేస్తుంటే రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు కేసులు ఎందుకు నమోదు చేయటం లేదని ప్రశ్నించారు. అదికారులు తమకు పట్టనట్లు ఫార్మ్ హౌస్ కు పరిమితం అవుతున్నారని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వందల ఎకరాలు భూములు కబ్జా అవుతుంటే 1.20 ఎకరాలు అని ఎలా ప్రకటన చేస్తారని అన్నారు. కబ్జా చేసిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మ్ హౌస్ కు పరిమితం అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సిములు, నాగేశ్వరావు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14-15 ఏళ్ల బాలికలందరూ హెచ్‌పీవీ

వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి అక్షిత బ్యూరో: గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరూ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనదని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు, భయాందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి బాలికకు మిషన్ మోడ్‌లో వ్యాక్సినేషన్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఈ వ్యాక్సిన్ ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు టీవీవీపీ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 12,635 మంది బాలికలు ఉండగా, ఇప్పటివరకు 2,786 మంది మాత్రమే హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. మిగిలిన అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందేలా విద్యాశాఖ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి, వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాలిక ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

గ్రామ సర్పంచు తగిలి విష్ణు

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: 99 రోజుల ప్రణాళికలో భాగంగా లింగాల మండల పరిధిలోని బాకారం గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు . ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచు తగిలి విష్ణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో ఏ ఈ ఓ షైనీ మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షం అధికంగా కురువకపోవచ్చు అని అందుకుగాను జొన్న సజ్జ చేసారా తదితర ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీ కింద లింగాల వ్యవసాయ కార్యాలయంలో జిలుగు విత్తనాలు ఒక బస్తా 2450 రూపాయలకు లభిస్తుందని తెలిపారు. 45 రోజుల్లో పూర్త వచ్చిన వెంటనే మొత్తము దున్నుకోవాలని సూచించారు. తర్వాత పంటలు వేసుకుంటే చాలా లాభాదాయకంగా వస్తాయని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని. గుర్తింపు కార్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో నీటిలో బ్యాక్టీరియా ఉంటుంది . నీటిని వేడి చేసుకోవాలని అట్టి నీటిని తాగాలని సూచించారు. ఇంటిదగ్గర సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని. గ్రామంలో లీకేజీలు ఎక్కడైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంకు శుభ్రపరచాలని వాటి ద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని. మనం ఇళ్లల్లో వాడే నా పికల్స్ సపరేట్గా వేయాలని. ప్రతిరోజు మన ఇంటి దగ్గరికి మన పరిసరాలలో చెత్త సేకరణ చేసేందుకు ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. బయట ఎక్కడ కూడా వెయ్యరాదని . పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి మాట్లాడుతూ 2002, 2025లో ఓటర్ నమోదు ప్రక్రియ ఈనెల 25 నుండి జూలై 25 వరకు ప్రతి ఇంటికి బిఎల్వోలు ఓటర్ నమోదు గురించి వస్తున్నారని వారందరికీ సహకరించి ఓటర్ నమోదు ఫామ్ నింపి ఇవ్వాలని సూచించారు. విద్యుత్ ఏయి అప్పలనాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామంలో ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ స్తంభాలు తాకరాదని. మీటర్లు లేకుండా కొండ్లు వేయరాదని. విద్యుత్తు లైన్ల కింద ఎవరు కూడా ఉండరాదని. గ్రామంలో ట్రాన్స్ఫారంలు దగ్గర ఆన్ ఆఫ్ స్విచ్లు ఎవరు పడితే వాళ్ళు వెళ్లరాదని . విద్యుత్ అధికారులకు చెప్తే తప్ప స్వంత నిర్ణయాలు తీసుకోరాదని తెలిపారు. ప్రత్యేకంగా 9800 డిడి కట్టుకుంటే ఒక కిలోమీటర్ దూరం వరకు పోల్స్ వైర్ ఇవ్వడం జరుగుతుందని. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ: అంగన్వాడి సెంటర్లో ప్రతినెల బరువు ఎత్తులను తీయడం జరుగుతుందని . మూడు సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతంతో పాటు గుడ్లు ఇవ్వడం జరుగుతుందని. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రం కు పంపించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లో ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని . ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు పిసి మాల్యా నాయక్ కనకయ్య మాట్లాడుతూ సైబర్ క్రైమ్ వల్ల నష్టపోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని. గ్రామంలో మైనర్ బాలికలకు వివాహాలు చేయడం చట్టరిత నేరమని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రగ్స్. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని యువతకు సూచించారు. తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచు తగిలి విష్ణు. ఉప సర్పంచ్ నాగమణి. మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. విద్యుత్ ఏయి అప్పలనాయుడు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. సిడిపిఓ దమయంతి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి. జిపిఓ జంగయ్య. అంగన్వాడి కార్యకర్తలు కళావతమ్మ. డీలర్ ఎగ్ బాల్ , చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. టెక్నికల్ ఈసీ శ్రీనివాసులు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు . తదితరులు పాల్గొన్నారు..

రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం

నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేస్తూ నకిలీ, నాసిరకం విత్తనాలను మార్కెట్లో విక్రయించే వ్యాపారులు, డీలర్లు, సంస్థలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.

సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కలెక్టర్ విత్తనాల దుకాణాల పర్యవేక్షణ బృందాలు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో విత్తనాలు, ఎరువుల సరఫరా మరియు పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. విత్తనాలు, ఎరువుల లభ్యత, పంపిణీ విధానం, నిల్వల పరిస్థితి, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు అమ్మకాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..... రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన విత్తనాల విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు అవి ఆధారాలుగా ఉపయోగపడతాయని, నకిలీ విత్తనాలు లేదా నాసిరకం ఉత్పత్తుల వల్ల రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలోని విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలను పాటించని సంస్థల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న వ్యవసాయ రంగంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలి, నాణ్యమైన విత్తనాలను ఎలా ఎంపిక చేసుకోవాలి, ప్రభుత్వ మార్గదర్శకాలు ఏమిటి వంటి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీ, వ్యవసాయ అధికారులతో, మండల స్థాయిలో సీఐ, ఎస్సై, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సమీక్షా సమావేశంలో టాస్క్‌ఫోర్స్ బృందాలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు, గోదాములు, డీలర్ల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే నిఘా సమితులు రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.... వ్యవసాయ అవసరాల పేరుతో అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, నిల్వదోపిడీ వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సంస్థలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరైన సమయంలో, సరైన ధరలకు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో నమ్మకాన్ని పెంపొందించడం, రైతుల హక్కులను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులో ఉంచడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, నకిలీ విత్తనాల సరఫరాదారులపై ఉక్కుపాదం మోపి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రత చర్యలు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన భద్రత ద్రాచల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వి ఎం గోదాము వద్ద 24 గంటల పాటు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సి సి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జమీల్, నాయబ్ తహసిల్దార్ శ్యామ్ లాల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే మా ధ్యేయం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్

ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి జూన్ 08: మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో 2, 3, 4 , 16, 17 వార్డుల ప్రత్యేక సభలు మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టుపక్కల ఎక్కడా చెత్తచెదారం వేయవద్దని, ముఖ్యంగా డ్రైనేజీలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పడేయడం వల్ల మురుగు నీరు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. వార్డులలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, మున్సిపల్ యంత్రాంగం ద్వారా ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బాలకృష్ణ, దూడల లక్ష్మి, మున్సిపల్ మేనేజర్ సర్వర్ , విద్యుత్ శాఖ ఏఈ కే లక్ష్మీ రాజం, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్న ఓ వృద్ధురాలు

గ్రామ సమస్యల పరిష్కారానికి అందరు కృషి చేయాలి

గ్రామ సర్పంచు శేఖర్

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: ప్రజా పాలనలో భాగంగా లింగాల మండల పరిధిలోని సురాపూర్ గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు . ఇట్టి గ్రామసభలో గ్రామ సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన జరిగింది. గ్రామ సభలో గ్రామానికి చెందిన వృద్ధురాలు జరుపటి ఈదమ్మ తనకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు మొరపెట్టుకుంది. అధికారులు స్పందిస్తూ కచ్చితంగా నీకు ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఏ ఈ ఓ మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే వర్షాకాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షం అధికంగా కురువకపోవచ్చు అని అందుకుగాను జొన్న సజ్జ చేసారా తదితర ఆరు

తడి పంటలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీ కింద లింగాల వ్యవసాయ కార్యాలయంలో జిలుగు విత్తనాలు ఒక బస్తా 2450 రూపాయలకు లభిస్తుందని తెలిపారు. 45 రోజుల్లో పూర్త వచ్చిన వెంటనే మొత్తము దున్నుకోవాలని సూచించారు. తర్వాత పంటలు వేసుకుంటే చాలా లాభదాయకంగా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ ఉప సర్పంచ్ సబేర బేగం. మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. విద్యుత్ ఏయి అప్పలనాయుడు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. సిడిపిఓ దమయంతి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పంచాయతీ కార్యదర్శి లలిత. అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు మహమ్మద్ బి. యశోద. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. టెక్నికల్ ఈసీ శ్రీనివాసులు. గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తిరుపతయ్య. తదితరులు పాల్గొన్నారు.

దేగాం గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి భూమి పూజ....!

ఆర్మూర్, అక్షిత ప్రతినిధి: ఆర్మూర్ మండలంలోని దేగాం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మహిళా భవన నిర్మాణానికి మంజూరైన రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు మహిళా భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ధర్మపురి, మహిళా సంఘాల వీఓ అధ్యక్షులు, మహిళలు, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ఈ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా రాయిని గూడెంలో గ్రామ సభ

సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామంజిగౌడ్

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.. రాయినిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభ ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీలు, పర్యావరణం హౌసింగ్ ఇండ్లు పింఛన్లు సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు.

గ్రామస్తులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో స్రవంతి. ఏ ఈ ఓ మేడం జిపిఓ గోపయ్య గ్రామ కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు గుండు లక్ష్మమ్మ గురవయ్య అమరావతి తిమోతి రాజు గుండు ఉషారాణి పిడమర్తి ఈశ్వరమ్మ అమరారపు పీటర్ కాంపాటి రాజు, అంగన్వాడీ టీచర్స్ నాగమణి కలమ్మ.వివో ఏలు గుండు అంజమ్మ గుండు అన్నపూర్ణ.డాక్టర్.ఆశా వర్కర్లు సంఘం వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి పట్టణం

ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు..

సింగరేణి వారసత్వ ఉద్యోగాలు అటకెక్కాయి

రేవంత్ రెడ్డి హైడ్రాకీ హిట్లర్ ఆదర్శం అనడానికి సిగ్గు చేటు

వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్నికి అడ్డంకిగా మారిన కాంగ్రెస్ నాయకత్వం

హైకోర్టు ఆర్డర్ భేఖాతారు

పోలీస్ అధికారులు ఎమ్మెల్యే కు దాసోహం అయ్యారు

నేను చేసిన అభివృద్ధి పనులన్ని కుంటు పట్టించారు

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..

అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచిందని, రెండున్నర సంవత్సరాలుగా గెలిచిన నాయకులు జిల్లా అభివృద్ధిని మర్చిపోయారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు.. ఈ ప్రాంతం నుండి గెలిచిన ఎమ్మెల్యే, ఈ జిల్లా నుండి రాష్ట్రానికి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు వ్యక్తిగత అభివృద్ధి తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు..

భూపాలపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ

గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదన్నారు..భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని,అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు, అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణాకాలని వరకు మంజూరు చేసిన నిధులను అప్పనంగా ఎమ్మెల్యే ఆయన సొంత ఊరికి పట్టుకెళ్లారన్నారు.వెంకటేశ్వర స్వామి దేవాలయం పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం ఏంది అని ప్రశ్నించారు.

హైకోర్టు క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణ పనులు అడ్డుకోవడం నిజంగా సిగ్గుమాలిన పని అని అన్నారు..సింగరేణి డిస్మిస్ కార్మికులను విధులోకి తీసుకోకుండా వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు..ఎంక్వయిరీ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి నిసిగ్గుగా హైడ్రాకు ఆదర్శం హిట్లర్ అనిచెప్పడం దుర్మార్గమని ఎద్దేవా చేశారు..హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి పేద ప్రజలను నడి రోడ్డుపై పడేలా చేసిన రేవంత్ రెడ్డికి వాళ్ళ ఊసురు తగులుతుందని హెచ్చరించారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన అంబిలపు కౌశిక్ కళ్యాణ్ తనకు దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ – టి మండలం కొమ్ముగూడ గ్రామానికి చెందిన దుర్గం హోక్టు తమకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు ఇస్తే కబ్జా చేసుకున్నాడని, తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన కవిత మండల్ తన భర్త ఎల్ ఐ సి లో భీమా ప్రీమియం తీసుకొని మరణించారని, భీమా డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన దేశబోయిన నవీన్ తనకు వస్తున్న ఆసరా పింఛను డబ్బులు బ్యాంకు ద్వారా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన పెరుగు కమలాబాయి తనకు చెందిన భూమిలో అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన గందే శంకరయ్య గతంలో వచ్చిన ఆసరా పింఛన్ 2 నెలల నుండి రావడం లేదని, పింఛన్ పున: రుద్దరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డొంగ్రి సంధ్య తన మానశికి దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన మల్లేష్ తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

భద్రాచలం,అక్షిత న్యూస్: ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశించారు.. ప్రజలు వారికి సంబంధించిన వివిధ సమస్యల గురించి నేరుగా ప్రజావాణిలో విన్నవించుకోవాలని, దళారుల ను ఆశ్రయించవద్దని మీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి నేరుగా వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు..

సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి అప్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, డిఎల్పిఓ సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.